క్లుప్తంగా

ఉచిత కంప్యూటర్ శిక్షణ

దామెర: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్లు విద్యార్థి కంప్యూటర్స్ ఎడ్యుకేషన్ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ కల్యాణి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మండలంలోని 200మంది నిరుపేద విద్యార్థులు, యువతి, యువకులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. వరంగల్ డాల్ఫిన్ గల్లీలో, హనుమకొండ పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఎదురుగా ఇన్‌స్టిట్యూట్‌లో ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 26వ తేదీలోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 9246899306, 9295070707 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

మేధావులపై కేసులు వెనక్కితీసుకోవాలి

శాయంపేట: రాజకీయ నాయకులు, పాలకవర్గాలు చేస్తున్న దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు పోరాటం చేస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్‌పై అక్రమ కేసులు బనాయించడం సిగ్గుచేటని తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి సాంబయ్య శుక్రవారం ప్రకటనలో విమర్శించారు. స్వాతంత్ర్య పోరాటంలో భారతీయులపై బ్రిటిష్ పాలకులు అన్ లాఫుల్ ప్రివెన్షనల్ చట్ట ప్రకారం కేసులను పెట్టే వారాని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రజల పక్షాన గొంతెత్తున్న మేధావులపై ఇప్పటి ప్రభుత్వం 'ఉపా' చట్టాన్ని ప్రయోగించడం హేయమైన చర్యని అన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

ఆత్మకూరు/దామెర: మండల కేంద్రంలోని పెంచికలపేట సబ్‌స్టేషన్‌లో నేడు (శనివారం) విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఏఈ రవికుమార్, ఏఈ రమేష్ శుక్రవారం వేర్వేరు ప్రకటనలో తెలిపారు. పరకాల సబ్ డివిజనల్ పరిధిలోని పరకాల, నడికూడ, శాయంపేట, ఆత్మకూరు, దామెర మండలాల విద్యుత్ వినియోగదారులు ఏదైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని కోరారు. సీజీఆర్ఎఫ్ చైర్మన్ సత్యనారాయణ, టెక్నికల్ మెంబర్ తిరుమలరావు, ఫైనాన్స్ మెంబర్ చరణ్‌దాస్, ఇండిపెండెంట్ మెంబర్ నరేందర్ పాల్గొనున్నట్లు వెల్లడించారు. విద్యుత్ బిల్లుల సమస్యలు, ఫిర్యాదులు, విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ఈ సదస్సు నిర్వహిన్నామని తెలిపారు. మండలంలోని విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాని వారు కోరారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఎల్కతుర్తి: మండలంలోని జీల్గుల గ్రామానికి చెందిన పెద్ది రాజిరెడ్డి సతీమణి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతురలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మేముల శ్రీనివాస్, కాసం రమేష్ తదితరులు ఉన్నారు.

ఆత్మకూరు: మండలంలోని చౌళ్లపల్లి గ్రామానికి చెందిన కుక్కముడి ఉప్పలయ్య అనారోగ్యంతో మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి ఉప్పలయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎన్‌రెడ్డి లింగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పి జయంత్‌లాల్, పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి, చౌళ్లపల్లి మాజీ సర్పంచ్ రవి, ఆత్మకూరు మండల అధ్యక్షుడు సదానందం, ఉపాధ్యక్షుడు రవి, ఆర్‌టీఐ జిల్లా కన్వీనర్ వణ్‌కుమార్, మండల నాయకులు రాజేశ్వర్‌రావు, బూత్ అధ్యక్షుడు యాదకుమార్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు: మండల కేంద్రానికి చెందిన ఆవునూరి రాములు ఆత్మహత్య చేసుకోగా డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు శుక్రవారం మృతదేహం వద్ద నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. చైర్మన్ వెంట సర్పంచ్ జన్ను కుమారస్వామి, ఉప సర్పంచ్ అడ్డగూడి సతీష్, బొల్లపెల్లి పరమేష్, మహేందర్ తదితరులు ఉన్నారు.

21న 'మ్యూజికల్ మీట్ ఫర్ పీస్'

హన్మకొండ కల్చరల్: ఈనెల 21న వరల్డ్ మ్యూజిక్ డే పురస్కరించుకుని వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో 'మ్యూజికల్ మీట్ ఫర్ పీస్' సంగీత విభావరి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సొసైటీ వ్యవస్థాపకుడు మహమ్మద్ సిరాజుద్దీన్ తెలిపారు. హనుమకొండలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం హనుమకొండ నయీంనగర్‌లోని వాగ్దేవి కళాశాల ఆడిటోరియంలో సాయంత్రం సంగీత విభావరి జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల గాయని, గాయకులు తెలుగు, హిందీ భాషల్లో సినిమా పాటలు పాడేందుకు ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 81436 43337 నంబర్‌లో సంప్రదించాలని కోరారు. సొసైటీ అధ్యక్షుడు సురేష్‌లాల్, సెక్రటరీ సుధాకర్‌రావు, సంగీత విద్వాంసులు తిరుపతయ్య, పీఆర్వో శ్రీనివాస్, మంజుల పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



బోనాలు, జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ పాలకవర్గం

పరకాల: పట్టణాల అభివృద్ధి బీఆర్ఎస్‌పార్టీతోనే సాధ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పరకాల మున్సిపల్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు బోనాలు, జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం, ప్రజలకు సేవలందించిన మున్సిపల్ ఉద్యోగ, కార్మికులకు జీఎంఆర్ గార్డెన్‌లో ప్రశంస పత్రాలు అందించారు. శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడారు. పరకాల పట్టణం గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో అభివృద్ధిలో వెనుకబడిందని విమర్శించారు. కనీసం రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణానికి నిధులు కేటాయించ లేదని ఆరోపించారు. ప్రస్తుతం స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహకారంతో పట్టణం అభివృద్ధితో దూసుకెళ్తుందన్నారు. పట్టణంతో పాటు నియోజకవర్గం అభివృద్ధికి వందల కోట్ల నిధులు కేటాయించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్‌స్వామి, సీఐ పుల్యాల కిషన్, ఏఈ వంశీకృష్ణ, టీపీఓ రాజు, కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్, మెప్మా ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

ఎల్కతుర్తి: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే మండల అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ జక్కుల అనిత అన్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న అభివృద్ధిని ఆయా శాఖల అధికారులు వివరించారు. రైతు వేదికలు నిర్మించి రూ. 3 లక్షలు నష్టపోయానని, ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు తమకు గుదిబండగా మారుతున్నాయని మల్లారం సర్పంచ్ గుడెల్లి రాజిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధికి ఖర్చు చేసిన బిల్లులు ఇంత వరకు రాలేదని, అప్పులు తీసుకొచ్చి ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని ముల్కనూర్ సర్పంచ్ మాడుగుల కొమురయ్య సభా దృష్టికి తీసుకొచ్చారు. విద్యుత్ సమస్యపై సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించిన వాటిని పరిష్కరించడం లేదని మాణిక్యాపూర్ ఎంపీటీసీ గోపిశర్మ మండిపడ్డారు. గ్రామాల్లో నెలకొన్న వివిధ సమస్యలను ప్రజాప్రతినిధులు సభా దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం వికలాంగుల పునరావాసం పథకం ద్వారా రూ.50వేల చెక్కును భిక్షపతి అనే వ్యక్తికి అందించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 19తేదీన నిర్వహించే పారిశుద్ధ్య పనుల నిర్వాహణ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ రవీందర్, ఎంపీడీవో భాస్కర్, డీఈ బాలరాజ్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చల్లాకు గుణపాఠం తప్పదు

పరకాల: ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి రాబోయే ఎన్నికల్లో గుణపాఠం తప్పదని టీడీపీ పరకాల నియోజకవర్గ ఇంచార్జి గన్నోజు శ్రీనివాసాచారి అన్నారు. గడప గడపకు గన్నోజు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వెల్లంపల్లి గ్రామంలో పర్యటించి కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్రంలో కేసీఆర్ సర్కార్ మోసాలను చేస్తుందని, స్థానిక ఎమ్మెల్యే దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు లక్కం ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి రవీందర్, రాష్ట్ర రైతు సంఘం నాయకులు రేగూరి వెంకట్‌రెడ్డి, నడికూడ మండల అధ్యక్షుడు దయ్యాల చంద్రమౌళి, నాయకులు బ్రహ్మాచారి, బండెల శివ, చిదురాల రామన్న, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వర్షపు నీటిని ఒడిసి పట్టాలి

చెన్నారావుపేట : వర్షపు నీటిని ఒడిసి పట్టాలని ఎంపీఓ శ్రీధర్‌రాజ్ కోరారు. ఎంపీడీఓ కార్యాలయంలో వరంగల్‌కు చెందిన నెహ్రూ కేంద్రీయ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన క్యాచ్ ద రెయిన్ అవగాహన సదస్సులో మాట్లాడారు. వర్షపు నీటిని ఆదా చేయడానికి ఇంకుడు గుంతలు తవ్వుకోవాలని, చెరువు పూడిక తీయాలని, చెక్‌డ్యామ్‌లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

హెడ్‌పోస్టాఫీస్‌లో ఆధార్ సేవలు ప్రారంభం

పరకాల: హెడ్‌పోస్టాఫీస్‌లో ఆధార్ సేవలు ప్రారంభించినట్లు హెడ్‌పోస్ట్ మాస్టర్ కూరాకుల మొగిళి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతీ పది సంవత్సరాలకు ఓసారి ఆధార్‌ను అప్డేట్ చేసుకోవడం తప్పనిసరి అయ్యినందున తపాలశాఖ ద్వారా ఏర్పాటు చేసిన ఆధార్‌సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే కొత్త ఆధార్ కార్డు కోసం నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్‌కార్డులో పేరు మార్పిడి, మొబైల్ నెంబర్, పుట్టినతేది, అడ్రస్ తదితర మార్పుల కోసం సరైన పత్రాలు తీసుకొచ్చి మార్పులు చేసుకోవాలన్నారు. మార్పులకు సంబంధించిన సేవలకు రూ.50 రుసుం చెల్లించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



ఎమ్మెల్యేకు మల్లికార్జునస్వామి చిత్రపటాన్ని అందజేస్తున్న మహిళలు

ఐనవోలు: మహిళలు స్వయం ఉపాధిని పెంపొందించుకొని కుటుంబానికి అండగా నిలవాలని ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బ్రైడల్ డే సెలబ్రేషన్స్ శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆరూరి గట్టు మల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో డీఆర్‌డీఏ సహకారంతో బ్యూటీషియన్ ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా బ్రైడల్ డే సెలబ్రేషన్స్ నిర్వహించగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బ్యూటీషన్ శిక్షణలో మహిళలు ఉత్సాహంగా పాల్గొంటున్నారని అన్నారు. బ్యూటీషియన్ కోర్సుతో మహిళల్లో ఆత్మ విశ్వాసం పెరిగి ఆర్థికంగా ఎదిగేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా శిక్షణ తీసుకుంటున్న మహిళలు ఎమ్మెల్యేకు మల్లికార్జునస్వామి చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఉస్మాన్ అలీ, వైస్‌ఎంపీపీ మోహన్, ఆలయ చైర్మన్ జయపాల్, సొసైటీ వైస్ చైర్మన్ చందర్‌రావు, ఎంపీటీసీ కల్పన పాల్గొన్నారు.

వేతనం ఇవ్వకుండా వేధిస్తున్నారు



బేతి రవీందర్‌రెడ్డి

ఐనవోలు: ముల్కలగూడెం సొసైటీలో పెయిడ్ సెక్రటరీగా పనిచేసిన తన తండ్రికి వేతనం ఇవ్వకుండా వేధిస్తున్నారని బేతి రాంరెడ్డి ఆరోపించారు. శుక్రవారం రాంరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ తన తండ్రి బేతి రవీందర్‌రెడ్డి ముల్కలగూడెం సొసైటీలో పని చేస్తుండగా ఆ సొసైటీ కాజీపేట దర్గా సొసైటీలో విలీనం అయిందని తెలిపారు. అప్పటి చైర్మన్ రవీందర్‌రెడ్డిని విధుల నుండి తొలగించారని, 2001 నుండి 2006 సంవత్సవం వరకు పనిచేసిన వేతనం ఇవ్వలేదని కోర్టును ఆశ్రయించారు. కాగా లేబర్ కోర్టు రూ.3,37,525 బాధితునికి ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసిందని రాంరెడ్డి తెలిపారు. దర్గా సొసైటీ డైరక్టర్లు సానుకూలంగా ఉన్నప్పటికీ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి, సొసైటీ సీఈఓ భూపాల్‌రెడ్డిలు కావాలని కక్ష్య పూరితంగా వ్యవహరిస్తున్నారని వాపోయాడు. వికలాంగ వృద్ధుడైన తన తండ్రి 18 సంవత్సరాలుగా న్యాయ పోరాటం చేస్తున్నారని, ఇవ్వాల్సిన నగదు ఇవ్వకుండా సొసైటీ చైర్మన్ హైకోర్టును ఆశ్రయించి స్టే తెచ్చినట్లు తెలిపారు. గతంలో సొసైటీలో జరిగిన తప్పిదాలను తాను ఎత్తి చూపినందుకు తన తండ్రికి ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆరోపించారు. దర్గా సొసైటీలో ఆర్టీఐ కింద పలు అంశాలపై వివరాలు కావాలని దరఖాస్తు పెడితే అక్రమంగా పోలీస్ స్టేషన్‌లో కేసు బనాచించినట్లు తెలిపారు. హైకోర్టులో కేసు విత్‌డ్రా చేసుకుని మానవత్వంతో ఆలోచించి తన తండ్రికి న్యాయం చేయాలని సొసైటీ చైర్మన్‌ను కోరినా పట్టించుకోవడం లేదన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే, డీసీసీబీ చైర్మన్, కలెక్టర్ దృష్టికి తీసికెళ్లినట్లు చెప్పారు. ఈ విషయంపై సొసైటీ వైస్ చైర్మన్ మాదాసి బాబును వివరణ కోరగా బేతి రవీందర్‌రెడ్డి అనే వ్యక్తి తమ సొసైటీలో పనిచేసినట్లు రికార్డులు అందుబాటులో లేవన్నారు. సర్వీసు రికార్డుకు సంబంధించి ఆధారాలు ఉంటే లిఖిత పూర్వకంగా దరఖాస్తు చేయాలని వివరించారు.

చర్య తీసుకోవాలి



తొలగించిన తాటిచెట్లు

ధర్మసాగర్: భూమి యజమానులకు సమాచారం ఇవ్వకుండా తాటిచెట్లను తొలగించారని, వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన రైతు కొట్టె బాబు కోరారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో, ఎక్సైజ్‌శాఖ కార్యాలయంలో శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ధర్మసాగర్ శివారులోని 553/ఆ సర్వే నంబర్‌లో గల తాటి చెట్ల కొందరు వ్యక్తులు జేసీబీతో తొలగించారని వాపోయాడు. ఎక్సైజ్ శాఖ, భూ యజమాని నుంచి ఏలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమంగా తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనను గీతాకార్మికులు, గీతాకార్మిక సంఘం నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడించారు. గీతా కార్మికులకు జీవనాధారమైన తాటిచెట్లు తొలగించిన వారిపై తక్షణమే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆ సంఘం జిల్లా కన్వీనర్ వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

బీమా చెక్కు అందజేత



ఎల్కతుర్తి: భీమదేవరపల్లి మండలం ముస్తాఫూర్ గ్రామానికి చెందిన దావురి జయ ఇటీవల మృతి చెందింది. మృతురాలు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో పాలసీ పొంది ఉండగా న్యాచురల్ డెత్‌క్లైమ్ ద్వారా బీమా సొమ్ము రూ.4,03,500 లు మంజూరయ్యాయి. దీంతో పాలసీ నామిని వెంకటేష్‌కు జెడ్పీటీసీ రవీందర్ శుక్రవారం బీమా చెక్కును అందించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాలతో పాటు ఇతర ప్రమాదాలు జరుగుతున్నాయని, కుటుంబ భద్రత కోసం పాలసీ అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ప్రభాకర్, ఉపసర్పంచ్ రజనచారి, మాజీ సర్పంచ్ మంజూల, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజీయం సురేష్, బండి వినయ్, సురేష్, విజయ్, కోటి, రాజు, శ్రీనివాస్, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేయాలి

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకుల జేఏసీ నాయకులు కోరారు. ఈమేరకు హనుమకొండలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల జేఏసీ చైర్మన్ డాక్టర్ కరుణాకర్‌రావు, కన్వీనర్ డాక్టర్ సాదు రాజేష్, బాధ్యులు డాక్టర్ చిర్ర రాజు, డాక్టర్ మామిడి లింగయ్య, డాక్టర్ ఫిరోజ్ పాషా పాల్గొన్నారు.

యోగా విశ్వవ్యాప్తం కావడం గర్వకారణం



యోగా సాధనలో జడ్జి సత్యేంద్ర తదితరులు

హన్మకొండ కల్చరల్: దేశంలో పుట్టిన యోగా విశ్వవ్యాప్తం కావడం భారతీయులందరికీ గర్వకారణమని, యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని వరంగల్ జిల్లా జడ్జి సత్యేంద్ర అన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్రప్రభుత్వం పిలుపు మేరకు కౌంట్‌డౌన్ కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం వేయిస్తంభాల దేవాలయంలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈమేరకు నక్కలగుట్ట కాకతీయ హరిత హోటల్‌లో జరుగుతున్న యోగా శిక్షణ తరగతుల్లో భాగంగా పురావస్తుశాఖ సహకారంతో ప్రముఖ యోగా గురువు పోశాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జడ్జి సత్యేంద్ర పాల్గొని యోగా సాధన చేశారు. కార్యక్రమంలో జిల్లా కోర్టు సూపరింటెండెంట్ ఇందిర, సాధకులు జయశ్రీ, చిరంజీవి, రవీంద్రచారి, హరి, ప్రసాద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతుకు న్యాయం

● 'సాక్షి' కథనానికి స్పందన

నడికూడ: మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన భాషక రవి ఈ నెల 9న ములుకనూరు సహకార గ్రామీణ పరపతి మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్ నుండి వరి బీపీటి 5204 రకం విత్తనాలు కొనుగోలు చేశారు. మొలకెత్తని వరి విత్తనాలతో నష్టపోయినట్లు, ప్రభుత్వం, వ్యవసాయశాఖ అధికారులు విచారణ చేపట్టి తనకు న్యాయం చేయాలని కోరాడు. దీంతో సాక్షి దినపత్రికలో ఈనెల 16న మొలకెత్తని వరి విత్తనాలతో నష్టపోయా అనే శీర్షిక కథనం ప్రచురితం కాగా శుక్రవారం ములుకనూరు సహకార గ్రామీణ పరపతి మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ వారు స్పందించారు. మాజీ ఓడీసీఎంఎస్ యునైటెడ్ వరంగల్ డిస్ట్రిక్ వైస్ చైర్మన్ గోల్కొండ సదానందం, ములుకనూరు సహకార గ్రామీణ పరపతి మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ మేనేజర్‌తో మాట్లాడి సదురు రైతుకు 6బస్తాల వరి విత్తనాలను అందించారు.

న్యూట్రిషన్ ఫుడ్‌తోనే ఆరోగ్యం



న్యూట్రిషన్ కిట్లు అందిస్తున్న ఎంపీపీ శంకర్

దామెర: గర్భిణులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే న్యూట్రిషన్ ఫుడ్ కిట్లతో తల్లి, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ఎంపీపీ కాగితాల శంకర్ అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో గర్భిణులకు ప్రభుత్వం నుంచి వచ్చిన న్యూట్రిషన్ కిట్లను శుక్రవారం ఆయన అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గర్భిణులు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం అవసరమన్నారు. తల్లి, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సీఎం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టారని అన్నారు. అనంతరం మండల వైద్యాధికారి డాక్టర్ ఉషారాణి మాట్లాడుతూ న్యూట్రిషన్ కిట్‌లో రెండు ప్రొటీన్ పౌడర్ ప్యాకెట్లు, నెయ్యి, ఖర్జూర, పల్లిపట్టీలు, ఒక గ్లాస్ ఉంటుందని తెలిపారు. గర్భిణులు తప్పకుండా న్యూట్రిషన్ ఫుడ్‌ను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరాంరెడ్డి, ఫార్మసిస్టు శివకుమార్, సూపర్ వైజర్లు శ్రీకాంత్, భాగ్యలక్ష్మీ, మాజీ సర్పంచ్‌లు శంకర్, మలయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ రతన్, ప్రసాద్, రాజ్‌కుమార్, కుమార్, రవి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు



హుండీ ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది

ఎల్కతుర్తి: భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్రస్వామి హుండీ ఆదాయం శుక్రవారం లెక్కించినట్లు దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి తెలిపారు. భక్తులు కానుకల రూపంలో హుండీలో వేసిన ఆదాయం మొత్తం రూ. 4,45,677 వచ్చినట్లు వెల్లడించారు. ఇందులో 23 విదేశీ కరెన్సీ నోట్లు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ సంజీవరెడ్డి, కార్యనిర్వహణ అధికారి కిషన్‌రావు, సభ్యులు ప్రభాకర్, ఓదెలు, సర్పంచ్ ప్రమీల, ఎంపీటీసీ రాజమణి, సర్వస్వతి సేవాసమితి సభ్యులు, వేములవాడ రాజరాజేశ్వర సేవా సమితి వరంగల్ సభ్యులు, అర్చకులు సధానందం, రాంబాబు, శ్రీకాంత్, రమేష్, శరత్‌చంద్ర, శివకుమార్, సిబ్బంది రామకృష్ణరావు, రవీందర్, సందీప్, శ్రీధర్, రాజు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారం తీసుకోవాలి



న్యూట్రిషన్ కిట్లను అందిస్తున్న శ్రీనివాస్‌రావు

ఐనవోలు: గర్భిణులు పోషకాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనత తగ్గి హిమోగ్లోబిన్ స్థాయి పెరుగుతుందని మెడికల్ ఆఫీసర్ శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోషకాహార లోపంతో గర్భిణులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ముందు జాగ్రత్తగా నూట్రిషన్ కిట్లను అందిస్తుందన్నారు. ప్రతీ సోమవారం, శుక్రవారం కిట్ల పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ రాజేంద్ర ప్రసాద్, ఫార్మసిస్ట్ స్వరూప రాణి, ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, గర్భిణులు పాల్గొన్నారు.

చదువుకు పేదరికం అడ్డుకాదు



విద్యార్థులను సన్మానిస్తున్న సంఘం నాయకులు

శాయంపేట: విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువాలని, చదువు పేదరికానికి అడ్డుకాదని ఆరె క్షత్రియ సంక్షేమ సంఘం జిల్లా ముఖ్య సలహాదారు పేర్వాల లింగమూర్తి అన్నారు. మండల కేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పదోతరగతి, ఇంటర్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని సాధించే దిశగా ముందుకెళ్లాలని సూచించారు. చదువుకు పేదరికం అడ్డుకాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దుర్నాల రాజు, ముఖ్య సలహదారులు మనోహర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్‌రావు, మహేందర్, నాగేశ్వర్‌రావు, పాపారావు, మల్లాజీ, ప్రసాద్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న ఆలయంలో మాస శివరాత్రి పూజలు



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఐనవోలు: ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో మాస శివరాత్రి ప్రత్యేక పూజలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, రుద్రహోమం చేసి శ్రీమల్లికార్జునస్వామి కల్యాణం జరిపించారు. అలాగే ఒగ్గు పూజారులచే పట్నం వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మజ్జిగ జయపాల్, ఉప ప్రధాన అర్చకుడు రవీందర్, ముఖ్య అర్చకుడు ఐనవోలు మధుకర్ శర్మ, శర్మ తదితరులు పాల్గొన్నారు.

'గిరిజన బంధు' అమలు చేయకపోతే ఉద్యమం



ధర్నా చేస్తున్న గిరిజన సంఘం నాయకులు

హన్మకొండ: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపులోపు గిరిజన బంధు పథకాన్ని అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయాలని చేయాలని, లేకుంటే ప్రత్యక్ష పోరాటాలు చేపడుతామని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరాం నాయక్ హెచ్చరించారు. గిరిజన బంధు పథకం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం ధర్నా చేశారు. అంతకుముందు ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన బంధు అమలు చేస్తామని గత ఏడాది సెప్టెంబర్ 17న సీఎం కేసీఆర్ ప్రకటించారని, ఇప్పటి వరకు అమలు చేయలేదని విమర్శించారు. ధర్నాలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లకొండ శ్రీకాంత్, కార్యదర్శి వాంకుడోత్ వీరన్న, నాయకులు జగన్, తిరుపతి, రమేష్, సిద్ధు, నరసింహ, రమ, సుమలత, సారయ్య, స్వరూప, లాలూ తదితరులు పాల్గొన్నారు.